సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

వివరాలు వెల్లడిస్తున్న ఈవో సుధాకర్

ఇల్లందకుంట, ఏప్రిల్ 14: అపరభద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 15 నుంచి 27 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు ఆలయ ఈవో కందుల సుధాకర్ ఆదివారం వెల్లడించారు. ఈనెల 15న స్వామివారి ఉత్సవమూర్తుల బాహ్యమందిర ప్రవేశం, 16న రక్షాబంధనం, పుణ్యాహవాచనం, 17న సీతారాముల కల్యాణ మహోత్సవం,18న పట్టాభిషేకం, 19న గరుడవాహన సేవ, 20న హనుమత్ వాహన సేవ, 21న గజవాహన సేవ, 22న అశ్వవాహన సేవ, 23న సూర్యరథోత్సవం (చిన్నరథం), 24న రాత్రి చంద్రరథోత్సం (పెద్ద రథం), 25న చంద్రరథోత్సవ ఊరేగింపు, 26న శ్రీ పుష్పయాగం (నాకాబలి), 27న ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వివరించారు.

క్రైం కథలకు ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 14: కరీంనగర్ భవానీ సాహిత్య వేదిక పరిశోధనతో పాటు ఆద్యంతం సస్పెన్స్‌తో కూడిన నాలుగు పేజీలకు మించని క్రైమ్ కథలను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకుడు వైరాగ్యం ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చిన కథల్లో బహుమతి పొందిన కథలతో పాటు మరో పదిహేను కథలను ఎంపిక చేసి పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ప్రథమ బహుమతి రూ. 2016, ద్వితీయ బహుమతి రూ. 1516, తృతీయ బహుమతి రూ. 1016, ప్రోత్సాహక బహుమతి ముగ్గురికి రూ.516 చొప్పున ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కథలను సెల్ నంబర్ 90145 59059కు ఈనెల 20వ తేదీలోగా పంపాలని సూచించారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కలినగర్ ఆర్డీవో మహేశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు తదితరులు

ఘనంగా అంబేద్కర్ జయంతి

- నివాళులర్పించిన మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు

కార్పొరేషన్/కలెక్టరేట్/కమాన్‌చౌరస్తా/కరీనగర్‌రూరల్/మానకొండూర్/మానకొండూర్‌రూరల్/చిగురుమామిడి/కొత్తపల్లి/తెలంగాణచౌక్/గంగాధర/ముకరంపుర/కోర్టుచౌరస్తా/గన్నేరువరం/తిమ్మాపూర్/రాంనగర్/ శంకరపట్నం/ జమ్మికుంట/ ఇల్లందకుంట/ సైదాపూర్/ వీణవంక, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. నగరంలోని కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, డీఆర్డీవో శ్రీధర్, జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, తహసీల్దార్లు రమేశ్, నవీన్, రాజేశ్, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణరావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ డీడీ నతానియేల్, అధికారులు పాల్గొన్నారు. భగత్‌నగర్‌లోని ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో, బల్దియా కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ భువనగిరి శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ డీసీపీ సుభాష్, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, ఉద్యోగులు, యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని అల్గునూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సల్ల శారద-రవీందర్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎస్సారార్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కళాశాల పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ మల్లారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మహేశ్, అధ్యాపకులు డాక్టర్ వరప్రసాద్, చంద్రమౌళి, సురేశ్, నాగేశ్వర్‌రావు, ఎస్ కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేశ్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. చింతకుంటలో నిర్వహించిన వేడుకల్లో వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతినాయక్, నాయకులు పాల్గొన్నారు. నగరంలోని కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు సంగెం లక్ష్మణరావు, నాగుల నరసింహస్వామి, ముప్పిడి కిరణ్ కుమార్, రాజేశ్వరరావు, సర్దార్ హర్మీందర్‌సింగ్, కోట రామస్వామి, రవీందర్, శైలజ, సత్యనారాయణ , ఈశ్వర్ ప్రసాద్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సాబీర్, ఎంపీటీసీ దావ కమలామనోహర్, అత్తపురం తిరుపతి, దావ రాజారామ్, దావ పరశురాములు, దావ ప్రభాకర్, దావ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఈడీ వినోద్‌కుమార్, ఆర్ఎం ఎస్ సుచరిత, నాయకులు దొంత రాజయ్య, గండి లక్ష్మణ్, ఎల్ ప్రకాశ్ నాయక్, ఎం కమల, ఎం మాధవి, లలిత, కుమార్, గంగయ్య పాల్గొన్నారు. భాగ్యనగర్‌లోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పాల్గొన్నారు. రైతు, ప్రజా సంఘాల జాతీయ నాయకుడు పొలాడి రామారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్ కుమార్, నాయకులు పాల్గొన్నారు. ఎన్జీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయ సమావేశ మందిరంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈ తిరుపతి, ఎస్ఏవో రాజేశం, ఏడీలు కిరణ్ కుమార్, నరేందర్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, పీవో చంద్రయ్య, సీఐ షాదుల్లా బాబా, ఏఈలు నిర్మలారాణి, సుజాత, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు కిరణ్ కుమార్, శ్యామయ్య, ఎం అంజయ్య, తిరుపతి, రత్నం, సంజీవరావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టులోని మీడియేషన్ సెంటర్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో జిల్లా మొదటి అదనపు సెషన్స్ జడ్జి శ్రీవాణి, జడ్జిలు లక్ష్మీకుమారి, సాధన, నీరజ, కుమార్ వివేక్, వెంకటేశ్, మేజిస్ట్రేట్లు షరీనా మహ్మద్, ప్రీతి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీవీ రాజ్‌కుమార్, బేతి మహేందర్ రెడ్డి, ప్రతినిధులు తిరుకోవెల రఘువీర్, బీమా సాహెబ్, రామగిరి శ్రీనివాస్, రేణుక, కటకం రాజేందర్, మడిపెల్లి రవి, అరుణ్ కుమార్, మాతంగి రవీందర్, సుంకె దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్, కొండ్ర లక్ష్మయ్య, పాస్తం ఆంజనేయులు, న్యాయవాదులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్ కుమార్, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎంపీడీవో సంజీవ్‌రావు, కార్యదర్శి హిదాయితుల్లా, ఆయా సంఘాల నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. చామనపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మల్లయ్య, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, ఆయా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెర్లభూత్కూర్‌లో నిర్వహించిన వేడుకల్లో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు హన్మంతరావు, సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు. చేగుర్తిలో అంబేద్కర్ చిత్రపటానికి నాయకుడు చామనపల్లి రాజయ్య, సింగిల్ విండో డెరెక్టర్ గాండ్ల అంజయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎలబోతారంలో ఎంపీటీసీ రామక్క, నాయకులు చల్ల లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మల్లారెడ్డి, కొమురయ్య, దుర్గేడ్‌లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు న్యాతరి శ్రీధర్, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, గాజుల అంజయ్య, అశోక్, రాములు, కుమార్, రాజ్‌కమల్, నగునూర్‌లో అంబేద్కర్ సంఘం నాయకుడు దావు సంపత్ కుమార్, కార్యదర్శి మల్లయ్య, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. మొగ్దుంపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో సంజీవ్‌రావు, మాజీ సర్పంచ్ జక్కం నర్సయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ పుష్ప, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు. మానకొండూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, అంబేద్కర్, దళిత, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముంజం పల్లిలో మాజీ సర్పంచులు రామంచ గోపాల్ రెడ్డి, నందగిరి రవీంద్రాచారి, మాజీ ఎంపీటీసీ బాలెంకి మల్లేశం, మోడల్ స్కూల్స్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు. గన్నేరువరం మండలంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు సుధాకర్, కిషన్, ప్రభాకర్, మహేందర్, రవీందర్, ఉపేందర్ రెడ్డి, జగన్ రెడ్డి, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడిలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, నాయకులు కనకయ్య, ప్రవీణ్ కుమార్, రవీందర్, రాంబాబు, క్రాంతికుమార్, రమేశ్, రాజయ్య, సదికుమార్, ఆంజనేయులు, రమేశ్, అభిషేక్, కనకయ్య, రవీందర్, సదానందం, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, రామంచ, నవాబ్ పేట్, బొమ్మనపల్లి, రేకొండ, సుందరగిరి, ఇందుర్తి, కొండాపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మధురానగర్, బూరుగుపల్లి గ్రామా ల్లోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు లిబర్టీ యూత్ ఆర్గనైజేషన్, మధురానగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ పుల్కం అనురాధ-నర్సయ్య, నాయకులు బండపెల్లి యాదగిరి, మేచినేని నవీన్‌రావు, పురుమల్ల మనోహర్, సాగి మహిపాల్‌రావు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం రేణికుంటలో మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఎలుక అనిత-అంజనేయులు, వైస్ ఎంపీపీ వీరారెడ్డి, రామకృష్ణకాలనీలో మాజీ సర్పంచ్ మీసాల అంజయ్య, మన్నెంపల్లిలో మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, తిమ్మాపూర్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు జలపతి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలంలో నిర్వహించిన వేడుకల్లో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేశ్, ఆయా సంఘాల నాయకులు సతీశ్, రవి, భద్రయ్య, మహిపాల్, సంపత్, రాజ కొమురయ్య, ప్రభాకర్, సతీశ్‌రెడ్డి, సుధాకర్, స్వరూప తదితరులు పాల్గొన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్‌పర్సన్ దేశిని స్వప్నాకోటి, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఆర్ఐ భాస్కర్, హెల్త్ అసిస్టెంట్ మహేశ్, సిబ్బంది ఉన్నారు. ఇల్లందకుంటలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంచారు. ఇక్కడ జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్లు పొడేటి రామస్వామి, శ్రీలం శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు మొగిలి, వేణు, మాజీ సర్పంచులు కంది దిలీప్‌రెడ్డి, రాజు, నాయకులు రవీందర్, సంపత్, ఓదెలు, మధుకర్, ఎల్లయ్య, రాజబాబు, తిరుపతి, సారయ్య ఉన్నారు. సైదాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీణవంక మండల కేంద్రంతో పాటు గంగారం, ఎలుబాక, కొండపాక తదితర గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ వేడుకల్లో దళిత సంఘం నాయకులు మారముల్ల కొమురయ్య, అంబాల మధునయ్య, పోరెం శ్రీనివాస్, కండె మహేందర్, మాదాసి సునీల్, పోరెం సాగర్, భానుచందర్, మధు, ప్రసాద్, చిట్టి, శ్రీజన్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు. హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో రమేశ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మహ్మద్ ఖలీక్ హుస్సేన్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ సునీల్‌రావు

హుజూరాబాద్ టౌన్: అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ బస్ స్టేషన్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్టీసీ ఈడీ వినోద్‌కుమార్, ఆర్ఎం సుచరిత తదితరులు

గంగుల, వినోద్‌కుమార్‌ను కలిసిన నాయకులు



ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 14: కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో పాటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్- మాధవి దంపతులను ఆదివారం నగునూర్ గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో ఈ నెల 17న చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అంకమల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వరి భద్రయ్య, రాజేశ్‌ఖన్నా, రవితేజ పాల్గొన్నారు.

బీజేపీకి ఓట్లడిగే హక్కు లేదు

రాంనగర్, ఏప్రిల్ 14: 'కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసిందో చెప్పాలి.. కనీసం రాష్ట్ర విభజన హామీలు కూడా అమలు చేయలేదు.. ఆ పార్టీకి ప్రజలను ఓట్లడిగే హక్కులేదు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఆదివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మొన్నటిదాకా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్, కేసీఆర్ ప్రతిపాదనతో వచ్చిన కిషన్‌రెడ్డి కాంగ్రెస్ గ్యారంటీల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము వచ్చి నాలుగు నెలలు మాత్రమే అయిందని, బీజేపీ అధికారంలో ఉండి పదేళ్లయిందని, వారి పాలనా వైఫల్యాలు, అమలు చేయని హామీలను ప్రజలకు తెలియజెప్పేందుకే నిరసన దీక్ష చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్, హుజూరాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, వొడితల ప్రణవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ మండల కమిటీ

వీణవంక, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఆదివారం ఆర్యవైశ్య మహాసభ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా శివరాములు, పాపన్న, కోటేశ్వర్, మండలాధ్యక్షుడిగా రామిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కాసనగొట్టు కరుణాకర్, కోశాధికారిగా అల్లెంకి రమేశ్, ఉపాధ్యక్షులుగా పల్లెర్ల కిరణ్, చిట్టిమల్ల హరిబాబు, సహాయకార్యదర్శిగా నూక రమేశ్, తాటిమల్ల శ్రీనివాస్, సలహాదారులు, సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, జిల్లా అధ్యక్షుడు చంద రాజు, ప్రధానకార్యదర్శి శివనాథుని శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు తాటికొండ రాజన్న, స్థానిక నాయకులు శేఖర్, సాంబమూర్తి, నాగన్న, పున్నం చందర్, కుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జీపీ ట్రాక్టర్ కింద పడి ఈజీఎస్ కూలీ మృతి

చిగురుమామిడి, ఏప్రిల్ 14: తాను నడుపుతున్న ట్రాక్టర్ కిందే ప్రమాదవశాత్తూ పడి ఈజీఎస్ కూలీ మృతిచెందిన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబ్‌పేటలో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన బొల్లి శ్రీనివాస్(50) ఈజీఎస్ కూలీగా పనిచేస్తున్నాడు. అప్పుడప్పుడు గ్రామ పంచాయతీ అవసరాల నిమిత్తం ట్రాక్టర్ డ్రైవర్‌గానూ పనిచేస్తుంటాడు. అయితే ఆదివారం రాత్రి పంచాయతీకి చెందిన ట్రాక్టర్ నడుపుతూ, ప్రమాదవశాత్తూ డ్రైవర్ సీట్లోంచి కిందపడ్డాడు. అతనిపై నుంచి వాహనం టైర్లు వెళ్లడంతో మృతిచెందాడు. శ్రీనివాస్‌కు ఇద్దరు కొడుకులు ఉండగా, భార్య సారవ్వ ఆరు నెలల క్రితమే మృతి చెందింది. కాగా, రాత్రి వేళలో ట్రాక్టర్‌పై ఎటువెళ్తున్నాడో.. తెలియరాలేదు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌ను వివరణ కోరగా, తాము శ్రీనివాస్‌కు ఎలాంటి పని చెప్పలేదని వివరించారు.

అక్రమ మద్యం స్వాధీనం

శంకరపట్నం, ఏప్రిల్ 14: మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన పోలు శ్రీకాంత్ ఆదివారం మొలంగూర్ శివారులోని ఓ వైన్స్‌లో మద్యం కొనుగోలు చేసి తన బెల్ట్ షాపులో విక్రయించేందుకు తీసుకెళ్తుండగా కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయ గుట్ట వద్ద పోలీసులు పట్టుకున్నారు. రూ.13090 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పీ లక్ష్మారెడ్డి తెలిపారు.

రాజకీయాలు పక్కన పెట్టి.. జయంతిలో పాల్గొని

ఎమ్మెల్యే సత్యంకు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, ఏప్రిల్ 14 : గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆసక్తికర సంఘటన ఆహుతులను ఆకట్టుకుంది. జయంతి వేడుకల్లో పాల్గొనడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ యాదృచ్ఛికంగా ఒకే సమయంలో వచ్చారు. ఇద్దరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఎప్పుడూ ఉప్పు నిప్పులా ఉండే నాయకులు రాజకీయాలను పక్కన పెట్టి స్నేహపూర్వక వాతావరణంలో జయంతి వేడుకల్లో వేడుకల్లో పాల్గొనడం చూడటానికి ముచ్చటగా ఉందని అక్కడికి వచ్చిన నాయకులు మాట్లాడుకోవడం కనిపించింది.

ఆలయ వార్షిక సమావేశం

చొప్పదండి, ఏప్రిల్ 14: పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి అధ్యక్షతన వార్షిక సమావేశం నిర్వహించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య, కోశాధికారి దండె లింగయ్య, కమిటీ సభ్యులు కటకం మహేశ్, ఆనందం, తాటిపెల్లి అంజన్న, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, గుర్రం చంద్రారెడ్డి, దూస లక్ష్మీనర్సయ్య, మామిడాల వెంకటాద్రి, ఆలయ ట్రస్టు సభ్యులు గుర్రం ఇంద్రసేనారెడ్డి, గుర్రం మల్లారెడ్డి, చంద్రారెడ్డి, చీకట్ల లచ్చయ్య, శివశంకర్ పాల్గొన్నారు.

విద్యార్థికి సత్కారం

రామడుగు(చొప్పదండి), ఏప్రిల్ 14: జవహర్ నవోదయలో ఆరో తరగతిలో సీటు సాధించిన గుండి గ్రామానికి చెందిన పారునంది అక్షితను మాజీ ఎంపీటీసీ గుండి ప్రవీణ్ ఆదివారం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మచ్చ మహేశ్, మచ్చ సంపత్, ప్రశాంత్, ఆగేశ్, ప్రశాంత్, సాయిలు, రవి, అజయ్, క్రాంతి, అక్షయ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

'భగవద్గీత సోపానములు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చినజీయర్‌స్వామి

పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 14 : డాక్టర్ సీ శ్రీనివాసరాజు రచించిన 'భగవద్గీత సోపానములు' పుస్తకాన్ని చినజీయర్ స్వామి ఆదివారం కరీంనగర్‌లోని పద్మ నాయక కల్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఒత్తిడి గురవుతున్న విద్యార్థులు, యువతకు ఉపయోగపడేలా భగవద్గీత నుంచి కొన్ని స్ఫూర్తి శ్లోకాలు తీసుకుని అనువదించి ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు శ్రీనివాసరాజు తెలిపారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

చిగురుమామిడి, ఏప్రిల్ 14: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ప్రొఫెసర్ జిలకర శ్రీనివాస్, కవి, గేయ రచయిత మచ్చ దేవేందర్, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత పసునూరి రవీందర్ పేర్కొన్నారు. ఉల్లంపల్లి గ్రామంలో అంబేద్కర్ గ్రామాధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు వారు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘం నాయకులు, ఆయా పార్టీల నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మామిడి అంజయ్య, పైడిపల్లి శ్రీనివాస్, బ